తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
26 ఆగస్టు 2024
పేజీలు : 08



జీవితాన్ని పండుగగా మలుచుకోవాలనేదే

## శ్రీకృష్ణ పరమాత్ముని సందేశం

- అందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు
- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ



**వరంగల్ బ్యూరో, ఆగస్టు 25 (జనం సాక్షి) :** జీవన గమనంలో ఎన్ని సమస్యలు ఎదురైనా, ఎన్ని అవాంతరాలు వచ్చినా, కష్టసుఖాలను సమభావంతో స్వీకరిస్తూ, అమూల్యమైన ఈ జీవితాన్ని పండుగగా మలుచుకోవాలనే సందేశాన్ని శ్రీకృష్ణ పరమాత్ముని జీవితం మనకు అందిస్తుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. శ్రీకృష్ణాష్టమి (ఆగస్టు 26) ని పురస్కరించుకుని మంత్రి కొండా సురేఖ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.శ్రీకృష్ణుడు తన జీవితంలోని పలు దశల్లో ప్రదర్శించిన లీలలు, మహిమలు భక్తులను పరవశింపచేస్తాయని మంత్రి సురేఖ అన్నారు. ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుని మహోన్నత వ్యక్తిత్వం, జీవన విధానం నేటి కలియుగంలోనూ మనకు గొప్ప ప్రేరణనిస్తాయని మంత్రి తెలిపారు. శ్రీకృష్ణుడు ప్రవచించిన గీత కేవలం ఆధ్యాత్మిక బోధనలకు మాత్రమే పరిమితం కాదనీ, అదొక విజ్ఞాన భాండాగారమని మంత్రి సురేఖ పేర్కొన్నారు. జీవితంలో ఎలాంటి పరిస్థితుల్లోనైనా ధైర్యం, స్థితప్రజ్ఞతతో ముందుకు సాగడానికి కావాల్సిన ప్రేరణను గీత అందిస్తుందని మంత్రి సురేఖ తెలిపారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ అనే శ్రీకృష్ణుని సందేశమే నేటి పాలక వ్యవస్థలకు మార్గనిర్దేశనం చేసిందని అన్నారు. శ్రీకృష్ణుని జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించే ఉట్ల పండుగ జీవితాన్ని ఆటపాటలతో ఆనందమయం చేసుకోవాలని తెలియచెప్తుందని మంత్రి తెలిపారు. సమస్యల వలయంలో చిక్కుకున్న నేటి ప్రపంచానికి శ్రీకృష్ణుని తాత్వికత సరైన దారిని చూపుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, ఆగస్టు 25(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జిల్లా పర్యటనలో భాగంగా రామప్ప సరస్సు, హరిత కార్టేజ్ లను సుందరికరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గదులను శుభ్రంచేయాలని, శానిటేషన్ చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఎటువంటి లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ సిఈ విజయ భాస్కర్, జెడ్పీ సి ఈ ఓ సంపత్ రావు, డి ఎం అండ్ హెచ్ అప్పయ్య, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు టన్నుల నల్ల బెల్లం పట్టివేత

- వ్యాను, ఆటో, రెండు మోటార్ సైకిల్స్ సీజ్
- 8 మంది పైన కేసు నమోదు : ఎక్సైజ్ సిఐ బిక్షపతి



**కొత్తగూడ, ఆగస్టు 25 (జనంసాక్షి) :** మహబూబాద్ జిల్లా గూడూరు మండలంలోని ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఎక్సైజ్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ వి బి కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించడం జరిగింది. అనంతరం గూడూరు ఎక్సైజ్ సి ఐ బిక్షపతి మాట్లాడుతూ గూడూరు మండలం దుబ్బగూడెం, చిల్ల గండి తండా లలో జరిపిన దాడులలో 6000 కిలోల నల్ల బెల్లంతో పాటు 200 కిలోల పట్టిక, 60 లీటర్ల నాటసారాయిని స్వాధీనం చేసుకుని ఒక ఐచర్ వ్యాను, రెండు మోటర్ సైకిల్స్, ఒక ఆటో ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఎక్సైజ్ శాఖ దాడుల్లో పట్టుబడిన భూక్య భావ్ సింగ్(కొమ్ముగూడెం),బానోత్ దేవ్ సింగ్(లైన్ తండ),అజ్మీర చిన్న (దుబ్బాగూడెం),లావుడ్య బాలు (లక్ష్మణ్ తండ),మీసాల వెంకట రమణ (కడప),డెరంగుల శివ కుమార్(కడప),అజ్మీరా సూర్య(,లైన్ తండ),గుగులోత్ జ్యోతి, (చిల్లగండి తండ) లపై కేసు నమోదు చేసినట్లు సీఐ భిక్షపతి తెలిపారు . ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ ఐ రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్స్ సుధాకర్, నరేష్, వెంకన్న, బాలకృష్ణ, దేవేందర్, యుగేందర్,గద్దర్, సాయి రామ్, మనోజ్, మల్లికార్జున్, భాగ్యలక్ష్మి లు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ఘనస్వాగతం

**పాలకుర్తి, ఆగస్టు 25 (జనంసాక్షి) :** విదేశీ పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశంలో అడుగిడి ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్ విమానాశ్రయంలో దిగిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త హనుమాండ్ల తిరుపతిరెడ్డి తో పాటు కొడకండ్ల, తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, జాటోతు హమ్యా నాయక్ లు పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా, నియోజకవర్గంలోని యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. విదేశీ పర్యటనను ముగించుకుని స్వదేశానికి చేరుకోవడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ధరావత్ సురేష్ నాయక్, నల్ల శ్రీరాములు, సుంచు సంతోష్, ఈదులకంటి రవీందర్ రెడ్డి, రాజశేఖర్, నియోజకవర్గ నాయకులు విజయపాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధారావత్ రాజేష్ నాయక్, ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్ మాజీ ఎంపీపీలు కారుబోతుల శ్రీనివాస్ గౌడ్, గడ్డం యాకసోమయ్య, నాయకులు హరికృష్ణ, మేడారపు సుధాకర్, చిలువేరు కృష్ణమూర్తి, సోమన్న తదితరులు పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు.



# గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు



**బచ్చన్నపేట ఆగస్టు 25 (జనం సాక్షి) :** బచ్చన్నపేట మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో కులస్తుల ఆరాధ్య దేవత అయిన తాటి వనంలో గల రేణుక ఎల్లమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకొని నైవేద్యాలు అప్పగించారు. ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రధాన వీధుల గుండా శివసత్తుల విన్యాసాలతో డప్పు చప్పుల మధ్య అంగరంగ వైభవంగా బోనాలు ఎత్తుకొని తాటి వనములో గల రేణుక ఎల్లమ్మ దేవాలయం వరకు మహిళలంతా... బోనాలు ఎత్తుకొని వరుస క్రమంలో గుడి చుట్టూ ప్రదర్శనలు చేసి... గుడి ముందు బోనాలు దింపి... అమ్మవారికి తమ తమ మొక్కులను చెల్లించుకుని... నైవేద్యం అప్పజెప్పారు. భక్తి శ్రద్ధలతో గౌడ సంఘ నాయకులు మహిళలు యువకులు బంధుమిత్రులు పిల్లాపాపలతో చేరుకున్నారు. అనంతరం గౌడ సంఘ నాయకులు మాట్లాడుతూ... ప్రజలందరికీ అంతా శుభమే కలగాలని మనసారా అమ్మవార్లను ప్రార్థిస్తున్నాం... గ్రామదేవతల బోనాలు మన సంస్కృతిక పునర్జీవనంలో ఒక భాగం, పాడిపంటలతో ఆరోగ్య సిరి భోగ్యాలతో ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని... గీతా కార్మికులు నిత్యం ఉదయం లేచి తమ ఆరాధ్య దేవత అయిన రేణుక ఎల్లమ్మ తల్లిని కాటమయ్య లను మొక్కుకుంటూ తాడిచెట్టు ఎక్కేముందు చెట్టును మూడుసార్లు మొక్కుకుంటూ.... మోపు పెట్టి చెట్టు ఎక్కుతామని ఆ తల్లి మమ్మల్ని దీవించి చల్లంగా చూడాలని నిత్యం వేడుకుంటాం... ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు బొమ్మెన రాజయ్య గౌడ్, నల్లగొని బాలకిషన్ గౌడ్, బొమ్మన ఆంజనేయులు గౌడ్, అందె శ్రీనివాస్ గౌడ్, వనమైన వెంకటేష్ గౌడ్, కక్కెర్ల రాజు,, బొమ్మెన బిక్షపతి గౌడ్, బొమ్మెన సందీప్ గౌడ్, కక్కర్ల విజయ్ గౌడ్, బూరుగు చంద్రం గౌడ్, కక్కెర్ల ప్రభాకర్ గౌడ్, మార్క సత్తయ్య గౌడ్, బండ భాస్కర్ గౌడ్, బండ నరేష్ గౌడ్, అందె పరుశరాములు గౌడ్, మల్లం కేశవులు గౌడ్, మల్లం బాలు గౌడ్, కక్కెర్ల సంజీవ్ గౌడ్, వనమైన మనీ చందర్ గౌడ్, కక్కర్ల గణేష్ గౌడ్, మల్లం అంజి గౌడ్, అందె సతీష్ గౌడ్, ఉట్కూరు బాలరాజు గౌడ్, అందె శీను గౌడ్, అందె దివాకర్ గౌడ్, భక్తిశ్రద్ధలతో గౌడ సంఘ మహిళలు బంధుమిత్రులు పిల్లాపాపలతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొన్నే గ్రామ సేవలో కోడూరు శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట ఆగస్టు 25 ( జనం సాక్షి) :** జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోని కొన్నే గ్రామానికి చెందిన సామాజికవేత్త, గ్రామ ఆపద్బాంధవుడు, తన సామాజిక సేవలో భాగంగా కొన్నే గ్రామపంచాయతీకి కోడూరు శివకుమార్ గౌడ్ విద్యుత్ బల్బులు అందించారు. కొన్నే గ్రామంలో శ్రావణమాసం పురస్కరించుకుని గ్రామంలో విద్యుత్ బల్బులు లేక గాఢాంధకారంలోనికి వెళ్లిందన్న విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ తన సొంత డబ్బులతో గ్రామపంచాయతీకి విద్యుత్ బల్బులను అందించాడు. గ్రామంలో సిబ్బందితో విద్యుత్ బల్బులు వేయించి గ్రామానికి వెలుగులు నింపినందుకు గాను శివకుమార్ గౌడ్ ను గ్రామస్తులందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎలికట్టె శ్రీనివాస్ కందుకూరి నవీన్ గౌడ్ పిట్టల బాలరాజ్ సంతోష్ రెడ్డి చెవిటి రామయ్య, సిబ్బంది శ్రీనివాస్ సిద్దులు దాసు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షునిగా వెంకటాచారి





**కోశాధికారిగా యుగంధర్**

**పాలకుర్తి, ఆగస్టు 25 (జనంసాక్షి) :** టీఎన్జీవోస్ జనగామ జిల్లా అధ్యక్షునిగా పాలకుర్తి పంచాయతీ కార్యదర్శి కపిలవాయి వెంకట చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జనగామ టీఎన్జీవో భవన్లో జరిగిన జిల్లా పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో జిల్లా కోశాధికారిగా మండలంలోని బమ్మెర పంచాయతీ కార్యదర్శి మట్టెవల్లి యుగంధర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఈసీ సభ్యులుగా పెద్దతండ (బి) పంచాయతీ కార్యదర్శి మంగళంపల్లి శ్రీకాంత్, తీగారం పంచాయతీ కార్యదర్శి మహేందర్ లను ఎన్నుకున్నారని జిల్లా కోశాధికారి యుగంధర్ తెలిపారు. మా నియామకానికి సహకరించిన టీఎన్జీవోస్ పంచాయతీ కార్యదర్శి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు

**భూపాలపల్లి, ఆగస్టు 25 (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా అధ్యక్షులు ఏడు నుతుల నిశిధర్ రెడ్డి అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు పొనుగోటి పాపారావు , రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి హాజరయ్యారు, అనంతరం వారు మాట్లాడుతూసభ్యత్వం నమోదు కోసం 8800002024 నంబర్ కి కాల్ చేస్తే వచ్చే లింక్ ద్వారా నమోదు చేసుకోవచ్చు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న ,చందుపట్ల సత్యపాల్ రెడ్డి , కన్నం యుగదీశ్వర్ పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు , జిల్లా సభ్యత్ నమోదు ఇంచార్జ్ జన్ను మొగిలి , రాష్ట్ర దళిత మోర్చా కార్యదర్శి బట్టు రవి నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్ రెడ్డి , హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి సభ్యత్వ నమోదు సహ ఇంచార్జి దొంగల రాజేందర్ వివిధ మోర్చా అధ్యక్షులు ,జిల్లా నాయకులు మండల అధ్యక్షులు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఓబీసీ రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ జయంతి

● నివాళులర్పించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల దేవేందర్



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 25 (జనం సాక్షి) :** చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామంలో ఓబీసీ రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ జయంతి వేడుకలు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం బీపీ మండల్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని ఆయన చిత్రపటాని కి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల దేవేందర్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ బీసీలరిజర్వేషన్ల కోసం పాటుపడిన మహోన్నతవ్యక్తి బిపి మండల్ కృషి అనిర్వచనీయమని అన్నారు. వెనుక బడిన కులాల ఆరాధ్యుడు మండల్ కమీషన్ ద్వారా బుడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యతను పెంచి బిసిలకు అభి వృద్ధి ఫలాలు అందించిన ప్రముఖ రాజకీయ నాయకు డు, బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్ర మంత్రి బిపి మండల్ జయంతి సందర్భంగా సంస్మరణ సభ నిర్వహించడమైనదని అన్నారు.బడుగు బలహీన వర్గాలకు మండల్ ఆదర్శప్రాయుడని ఆయన ఆశయా ల ఆచరణలో యువత నడవాలని పిలుపునిచ్చారు. బీసీల అభ్యున్నతి కోసం అలుపెరుగని కృషిచేసిన మహానాయకుడు మండల్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షు డు గాండ్ల దేవేందర్, నియోజకవర్గ ఇన్చార్జ్ గంటే ఉపేందర్ యాదవ్, దళిత సంఘం రాష్ట్ర నాయకుడు ఇల్లందుల సుదర్శన్ సంక్షేమసంఘం మండల అధ్యక్షు డు బత్తుల రాజన్ బాబు, యువజన అధ్యక్షుడు ము క్కెర శ్రావణ్ యాదవ్,కన్నెబోయిన అశోక్ యాదవ్, కోరుకొప్పుల రాజు గౌడ్, రంగు సంపత్ గౌడ్, తదితరు లు పాల్గొన్నారు.

## ఎస్సై చక్రపాణి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన




**మహదేవపూర్ ఆగస్టు 25 (జనం సాక్షి) :** కాలేశ్వరం ఎస్ఐ చక్రపాణి ఆధ్వర్యంలో ఆదివారం రోజున కాళేశ్వరం గ్రామంలో సైబర్ నేరాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఒకవేళ సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేసి రిపోర్ట్ చేయాలని అదేవిధంగా ప్రజలు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రతి వాహనదారులు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్తోపాటు వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు ఉండాలని ప్రజలకు తెలిపారు. అలాగే మహారాష్ట్ర-ఛత్తీస్ఘడ్ రాష్ట్రాల నుంచి కాళేశ్వరం వస్తున్న అనుమానితులను ఎస్సై చక్రపాణి ఫింగర్ ప్రింట్ ద్వారా చెకింగ్ చేసి వదిలివేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మంగపేట ఆగస్ట్ 25(జనంసాక్షి) :** మండలంలోని తిమ్మంపేట జెడ్పీ హైస్కూల్ నందు 1986-1987 వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో స్నేహితులు అందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు,విద్యార్థులు సమావేశమై తాము పాఠశాలలో గడిపిన ముప్పై ఏడు సంవత్సరాల క్రితం చదివిన జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ అప్పటి అపూర్వమైన తీపి జ్ఞాపకాలను, సంఘటనలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.అప్పటి రోజులను మళ్ళీ గుర్తు చేసుకుంటూ స్నేహితులు ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ సరదాగా గడిపారు.అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన మహమ్మద్ అఫ్జల్ (ఆంగ్ల బోధకుడు), ఎం. చంద్రమౌళి ( తెలుగు పండితులు),దిడ్డి కాశినాదం వంటి గురువులను ఘనంగా శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందజేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు సుమారు 40 వేల రూపాయల విలువగల సౌండ్ సిస్టంను పాఠశాల ప్రధానోపాధ్యాయుడైన పెనక సత్యనారాయణ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తులసి రామ్, తిరుపతయ్య, గొప్ప సమ్మరావు,సంకుబొప్ప నరసింహారావు,అత్తె శ్రీనివాసు,ఎర్రంకానీ పురుషోత్తం, సులోచన, నిర్మల,ఇంకా యాభై మందికి పైగా పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కా పట్టివేత

**బోథ్ ఆగస్టు 25(జనంసాక్షి) :** నిషేధిత గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్న ఘటన శనివారం మండలంలోని కనుగుట్ట గ్రామంలో చోటుచేసుకుంది.ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన సాజిద్ అనే వ్యక్తి బోథ్ మండలానికి గుట్కా సరఫరా చేస్తున్నట్లు వచ్చిన ముందస్తు సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు.పట్టుకున్న గుట్కా ప్యాకెట్ల విలువ 27611/- ఉంటుంది అని అన్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# శ్రీధర్ శర్మ చాత్తాద శ్రీవైష్ణవులకు క్షమాపణ చెప్పాలి

● తాడూరు వెంకటేశ్వర స్వామి రాష్ట్ర సంప్రదాయ అర్చక మండలి



**నర్సంపేట ఆగస్టు 25 (జనం సాక్షి) :** నర్సంపేట ఆచార్య డిగ్రీ కళాశాల లో జరిగిన చాతాద శ్రీవైష్ణవ సంగం వరంగల్ జిల్లా అధ్యక్షులు దాస్యం. రంగనాధ్ స్వామి ఆదివారంకార్యకర్తల సమావేశం నిర్వహించారు వారు మాట్లాడుతూఇటీవల శ్రీధర్ శర్మ బ్రహ్మనుడు అసభ్యకర పదజాలం మన చాతాధ కులస్తులను కించపరిచే విధంగా మాట్లాడినారు ఆంధ్ర తెలంగాణ మన కులస్తులు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతూ అన్నారు స్మార్థులు అని చెప్పుకునే (మేము మాత్రమే బ్రాహ్మణులు) అనేవారు అహంకార ధోరణి, వేణు స్వామి అని పురోహితులపై ఓ సందర్భంలో అతను తప్పే చేశాడనుకొందాము. కాని ఇక్కడ చాతాధ కులం అని ఎందుకు తీసుకు వచ్చాడు, తెలుసా ఈ మధ్యకాలంలో మన చాత్తాద శ్రీవైష్ణవులు సక్రమంగా వేదాలు చదువుకొని ఎక్కడ చూసినా మనవారే ఎక్కువగా పురోహితం నిర్వహిస్తున్నారు స్మార్థులు బ్రష్టు పట్టు పోయారు ఏ కొద్దిమందో తప్పా వారి ఉనికిని చాటుకోవడానికి మన కులాన్ని తక్కువ చేయడానికి వాడికోక అవకాశం వచ్చింది కాబట్టి మనం అందరూ సంగటితం కావాలి మనపెద్దలు జిల్లాల వారీగా అర్చక పురోహితులు మరియు కార్యకర్తలు దీనిని ఖండించాలి అని చెప్పారు కార్యక్రమంలో రాష్ట్ర అర్చక మండలి కార్యదర్శి తాడూరు. వెంకటేశ్వర స్వామి మాట్లాడుతూ శ్రీధర్ శర్మ నీవు బేషరతు క్షమాపణ మా కులస్థులకు వెంటనే చెప్పాలి, ఇటీవల ఓ ఐదు సంవత్సరాల క్రితం వరంగల్ జిల్లా లో ఓ ఆలయంలో మీ బ్రాహ్మణ పురోహితులు పూజాదికాలు చేస్తుంటే ప్రక్కనే ఉన్న మసీదు వాళ్ళకి గంట శబ్దం వచ్చినందుకు అసౌకర్యం గా భావించి ఆ బ్రాహ్మణుడిని మీ కులస్తుడు తల పగిలే దాకా గాయపరిచిన అపరిచిత మతస్థులు దాడిలో ఆ బ్రాహ్మనుడు మరణించిన విషయంలో రాష్ట్రములోని అర్చక పురోహితులు పెద్ద ఎత్తున ధర్నాలు చేశారు. అందులో బ్రాహ్మణ శ్రీవైష్ణవ, చాతాద శ్రీవైష్ణవ, జంగమ, విశ్వకర్మలు కలిసి కట్టుగా పూజారులు అందరూ వేల సంఖ్యలో ధర్నాలు చేసి అరెస్ట్ ఐనా సందర్భములు ఉన్నాయి, అప్పుడు తెలియలేదా మా చాతాదుల సహకారం ఏంటో అని, సాత్విక పద్ధతుల్లో పెరుమాళ్ళకి పూజాదికాలు చేస్తున్నాం, ముమ్ముందు హేచరిక గా చెబుతున్నాం మీ బ్రాహ్మణ కులస్తుల్లో మధు మాంసాలు పురాతనం నుండే స్వీకరించిన సందర్భములు ఉన్నాయి, అగ్ర కులం అని అసభ్య వాక్యాలు మీ పతనానికే నని హెచ్చరిక చేస్తున్నాను అని చెప్పారు, ఈ కార్యక్రమంలో మన చాతాధ కులస్తులు భూపాలపల్లి జిల్లా కార్యదర్శి రవి కుమార్, సత్యం, వరంగల్ గోవింద రాజుల గుట్ట అర్చకులు మురళి కృష్ణ, వరయోగుల లక్ష్మణ స్వామి, రాజు స్వామి ఖమ్మం బాధ్యులు శ్రీనివాస్ సత్యనారాయణ స్వామి, జగన్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గుడుంబాను విక్రయించే వారిపై కేసులు తప్పవు

**మహదేవపూర్ ఆగస్ట్ 25 (జనంసాక్షి) :** నిషేధిత గుడుంబాను విక్రయించే వారిపై కేసులు తప్పవని ఎస్సై పవన్ కుమార్ అన్నారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు మహదేవపూర్ గ్రామం ఎస్సీ కాలనీలో గల సోన్నారి రమాదేవి- భర్త రాములు ఇంటి వద్ద సుమారు 10 లీటర్ల గుడుంబాను అక్రమంగా విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం రాగానే వెంటనే ఎస్సై పవన్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఎస్సీ కాలనీకి చెందిన సోన్నారి రమాదేవి ఇంట్లో తనిఖీలు నిర్వహిస్తుండగా 10 లీటర్ల గుడుంబా కనబడిందని వెంటనే ఇద్దరు పంచుల సమక్షంలో అట్టి గుడుంబాను సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.అదేవిధంగా ఇలా అక్రమంగా మద్యం గుడుంబా విక్రయించే వారిపై పోలీసుల నిఘా ఉంటుందని అట్టి వారిపై కఠినమైన చర్యల తోపాటు కేసులు తప్పవని ఎస్ఐ కుమార్ హెచ్చరించారు.

## ఘనంగా మండపదేవత హెూమం పూర్ణాహుతి

● హెూమంలో పాల్గొన్న మాలోతు స్రవంతి రాజు నాయక్



**స్టేషన్ ఘన్పూర్,(చిల్పూర్)ఆగస్టు 25 (జనం సాక్షి) :** చిల్పూర్ మండలంలోని శ్రీపతిపెల్లి గ్రామంలో పాటిమీద ఆంజనేయ స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, ఆంజనేయ దేవాలయ అభివృద్ధి దాత మాలోతు రాజు నాయక్ స్రవంతి దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం గణపతి పూజ పుణ్యాహావచనం, మండపదేవత హెూమం, పూర్ణాహుతి తదితర ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ హెూమంకార్యక్రమంలో మాలోత్ రాజు నాయక్ స్రవంతి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొని, స్వామివారిని దర్శించుకు ని తీర్థప్రసాదాలు తీసుకున్నారు.అనంతరం మాలోతు రాజు నాయక్ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిల్పూర్ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్, మండ ల అధికారప్రతినిధి తౌటి సునీల్,బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు గాజుల రజిని, మండల అధ్యక్షురాలు కొయ్యడ శోభ,ఉపాధ్యక్షురాలు సుప్రియ, నాయకులు గుగులోత్ ఉమ్లా నాయక్,తీగల మహేందర్, మామిడా ల యాదిరెడ్డి, రవీందర్ రెడ్డి, సింగపురం నాగయ్య, సింగపురం దయాకర్, బొందయ్య, నీల నరసింహులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రాజేంద్రప్రసాద్



**కాటారం ఆగస్టు 25 (జనం సాక్షి) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులుగా మంథని నియోజక వర్గం కాటారం మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన పూసల రాజేంద్రప్రసాద్ ను నియమించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఓబీసీ అధ్యక్షులు గండమళ్ళ ఆనంద గౌడ్ పూసాల రాజేంద్ర ప్రసాద్ ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియమించినట్లు ఉత్తర్వు లు జారి చేశారు. నియమకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డిలకు ధన్యవాదములు తెలిపారు.

## స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**చిట్యాల ఆగస్టు 25 (జనంసాక్షి) :** తమతో పదవ తరగతి వరకు చదువుకున్న స్నేహితురాలు మంద ప్రియాంక భర్త శ్రీ శే సంతోష్ గత సంవత్సరము అనారోగ్యం తో మృతి చెందారు . కాగా అతని సంవత్సరికము కొంకొండ గ్రామంలో జరుగగా అదివారం 2009-10 బ్యాచ్ స్నేహితులు కలిసి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం రూ 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ఔదార్యాన్ని చాటి మా మిత్రులం దరం ఎప్పుడూ భరోసాగా ఉంటాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో పూర్వపు మిత్రులు కట్కూరి సునీల్, దాసరపు సృజన్, మాటూరి లవన్, కుశన్, కట్కూరి రాజేందర్, పుల్ల రమేష్ గోపగాని నరేష్, కట్టగాని నవీన్, సునీత, కనకం కళ్యాణి, సుప్రిత, మమత, దీపిక, రమాదేవి, అశ్విని, పెరుమండ్ల శరత్, కనుకుంట్ల హరీష్ రజినీకర్ పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలు నెరవేర్చాలి



**నర్సంపేట ఆగస్టు 25 (జనం సాక్షి) :** జనాభా ప్రాతిపదికన అధిక శాతం ఉన్న బహుజనలు రాజ్యాధికారం కోసం పోరాడాలని తెలంగాణ ఉద్యమకారుడు, ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కత్తి వెంకటస్వామి గౌడ్ పిలుపునిచ్చారు.తొలి బహుజన యోధుడు శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతిని పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలోని పాకాల సెంటర్ లో ఆయన విగ్రహం వద్ద జయంతి వేడుకలను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ,నర్సంపేట పట్టణ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ముందుగా మున్సిపాలిటీ పరిధి సర్వాపురంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్, ఆర్డీఓ కార్యాలయం,ఎమ్మెల్యే కార్యాలయం మీదుగా బస్టాండ్,అంగడి సెంటర్, అంబేద్కర్ సెంటర్ నుండి పాకాల సెంటర్ వరకు గౌడ కులస్తులు సుమారు 500 ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ కమిటీ అధ్యక్షుడు సోల్తి సారయ్య గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ల అధ్యక్షతన వేడుకలు జరగగా ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి గౌడ్, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రటరీ జనరల్ రాగుల సిద్దిరాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ రావు హాజరయ్యారు. కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజు గౌడ్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాగుల కిరణ్ కుమార్ గౌడ్,వరంగల్ కామారెడ్డి జిల్లాల అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్,కొండగాని రవి గౌడ్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్,రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, నాయకులు శీలం వీరన్న గౌడ్, మచ్చిక రాజు గౌడ్,బోడిగె మల్లేశం గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, జిల్లా కోశాధికారి మద్ద గణేష్ గౌడ్, జిల్లా సలహాదారుడు రామగోని సుధాకర్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, గుర్రం ప్రభాకర్ గౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాంపల్లి వెంకట్ గౌడ్, చెన్నారావు పేట మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్,నల్లబెల్లి మండల అధ్యక్షులు పెరుమాండ్ల రాజ్ కుమార్ గౌడ్,గండి లింగయ్య గౌడ్, వల్లాల శ్రీహరి గౌడ్,మాదాటి శ్రీనివాస్ గౌడ్, దొమ్మటి పురుషోత్తం గౌడ్ గంధసిరి సాంబరాజు గౌడ్, తిప్పని రవీందర్ గౌడ్, బీసీ ప్రజా సంఘాల నాయకులు ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, అబోతు రాజు యాదవ్ వివిధ మండలాలకు చెందిన గౌడ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్డిఎఫ్ వనిత అచ్చుత పాయి కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు



**పర్వతగిరి, ఆగస్టు 25 (జనంసాక్షి) :** పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో ఆర్ డి ఎఫ్ వనిత అచ్చుత పాయి జూనియర్ కళాశాలలో ఆదివారం అంగరంగ వైభవంగా వెల్కమ్ పార్టీ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జనార్దన్ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో పోటీపడి చదవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అధ్యాపకులు విద్యార్థులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. సమావేశం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజు, ఏ ఓ సత్యనారాయణ , రాంబాబు , మహేశ్వర్, జయశంకర్, సైదులు, గుంశావళి, శ్రీనివాస్, హైమావతి, ప్రశాంత్, మహేష్ పాల్గొన్నారు.

## చండిక అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు



**పాలకుర్తి, ఆగస్టు 25 (జనంసాక్షి) :** పాలకుర్తి మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీ చండికా సమేత సోమేశ్వర లక్ష్మీనర సింహ స్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా పాలకుర్తి ధర్మరక్షణ సమితి మహిళలు అమ్మవారికి కుంకుమార్చన, వడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో నీరాజనములు సమర్పించారు. అనంతరం ఒకరికొకరు పసుపు, బొట్టు, వాయనాలు ఇచ్చుకోవడం, లలితా సహస్రనామ పారాయణ జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ సూపర్ డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి అనిల్ శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి విక్రేతలు అరెస్టు..

నూగూర్ వెంకటాపురం ఆగస్టు 25(జనం సాక్షి ):- ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు యువకులను అరెస్టు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ తెలిపారు. భద్రాచలం కి చెందిన ముగ్గురు వ్యక్తులు రెండు బైక్ లపై గంజాయి తీసుకోని భద్రాచలం నుండి చర్ల మీదిగా వెంకటాపురం వచ్చి ఇక్కడ అవసరం అయినా వ్యక్తులకు గంజాయి అమ్ముతారని నమ్మదగిన సమాచారం అందింది.పై అధికారుల ఆదేశాల మేరకు వెంకటాపురం శివాలయం సెంటర్ వద్ద వేచి ఉండగా సాయంత్రం సమయంలో ముగ్గురు వ్యక్తులు రెండు బైక్ లపై వెంకటాపురం వస్తుండగా అనుమానం వచ్చి వారిని పట్టుకొని వారి వద్ద ఉన్న బ్యాగ్, తెల్లని సంచి ని తనిఖీ చేశారు. వారి వద్ద ఉన్న తెల్లని సంచిలో గంజాయి లభించటంతో వారిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. వారి వివరాలు 1)చింత నాగేందర్ ప్రసాద్ (26)తండ్రి నాగేశ్వరావు,వృత్తి కూలి, 2)తిరువిధుల ప్రవీణ్ (28)తండ్రి నాగయ్య , వృత్తి కూలి, 3)కనకం దుర్గ ప్రసాద్ (27)తండ్రి పున్నయ్య వృత్తి జేసిబీ డ్రైవర్, వీరు ముగ్గురు వ్యక్తులు యాట్టపాక మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అని తెలిపారు. వారి వద్ద మొత్తం గంజాయి 3.695కేజీలు, దాని విలువ 92,375/- వీరు ముగ్గురు వ్యక్తులు వారి ఆర్థిక అవసరాలు తీర్చు కొనుటకు నిత్యం గంజాయి అధిక ధరకు అమ్మే వారని తెలిపారు.దీనిపై కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు సి ఐ వెల్లడించారు. యువత చెడు వ్యాసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తు ను పాడు చేసుకోవద్దని గంజాయి వంటి మత్తు పదార్థాలు సరఫరా చేసిన సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





## ఘనంగా దబ్బకట్ల నర్సింగరావు వర్ధంతి సభ...

**ములుగు ప్రతినిధి, ఆగస్టు 25(జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో ఆదివారం కీర్తిశేషులు తుడుం దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షులు దబ్బకట్ల నర్సింగరావు వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ ములుగు జిల్లా సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్ నర్సింగరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బాదం ప్రవీణ్ మాట్లాడారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజల బిక్షపతి, ములుగు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కల నాగరాజు, ములుగు మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, యూత్ కాంగ్రెస్ నాయకులు బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విష జ్వరంతో బాలిక మృతి

**కొత్తగూడ, ఆగస్టు 25 (జనం సాక్షి)** :మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని హనుమాన్ తండా కు చెందిన భూక్య.రాజేందర్, సంధ్య దంపతుల కుమార్తె భూక్య రూపా ఒకటిన్నర సంవత్సరాలు జ్వరం రావడంతో నర్సంపేట హాస్పిటల్ కు తీసుకెళ్లగా సీరియస్ గా ఉన్నదని ఎంజిఎంకు తరలించాలని సూచించారు.తీసుకెళు తుండగా మార్గమధ్యంలో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**మంగపేట, ఆగస్ట్ 25 (జనంసాక్షి) :** మండలంలోని కొత్త మల్లూరు గ్రామానికి చెందిన రెబ్బల రాములు-రమ దంపతుల ఇళ్లు ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన పూర్తిగా దగ్నం కాగా ఇంట్లోని బీరువాలో ఉన్న లక్ష రూపాయల నగదు అలాగే లక్షల విలువైన సామాగ్రి క్షణాల్లో కాలిబూడిదయ్యాయి.గ్రామంలో శ్రావణమాసం చివరి ఆదివారం కావడంతో ఊరంతా గ్రామ దేవతకు బోనాలు పెట్టడానికి వెళ్ళారు. ఊరంతా బోనాల పండుగ చేసుకుంటుండగా రమ కూడా బోనమెత్తుకుని మహిళలతో కలిసి గ్రామ దేవత దగ్గరకు వెల్లగా భర్త రాములు మోటారు చైన్ బ్లాక్ పనుల కోసం వెళ్లినట్లు తెలిపింది. బోనాల సంబురంలో ఉండగా అకస్మాత్తుగా ఇంటిని మంటలు చుట్టుముట్టి భారీ ఎత్తున ఎగసిపడడంతో ఆర్పలేకపోయామని గ్రామస్తులు తెలిపారు.అగ్ని ప్రమాదంలో సుమారు 6 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాదితులు రాములు,రమ దంపతులు తెలిపారు.ఇంట్లోని విలువైన బంగారం, వెండి వస్తువులు దుస్తులు వంట సామాగ్రి పూర్తిగా





దగ్నం కాగా కుటుంబం కట్టుబట్టలతో మిగిలిపోయారు.వారిని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు,గ్రామస్తులు కోరారు.

## నకిలీ నంబర్ ప్లేట్ గల ఇసుక లారీ పట్టివేత..

**నూగూర్ వెంకటాపురం ఆగస్టు 25(జనం సాక్షి ):** ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని ఒంటి చింత గూడెం ఇసుక ర్యాంప్ లో శనివారం నాడు సాయంత్రం నేనావత్ సురేష్ రెవిన్యూ గ్రామం జడ్చర్ల, పట్లవత్ శ్రవణ్ రెవిన్యూ గ్రామం జడ్చర్ల, జిల్లా మహబూబ్నగర్ అను వ్యక్తులు ర్యాంప్ లోకి వెళ్లి పేక్ నంబర్ ప్లేట్ పెట్టు కొని లారీ లో ఇసుక లోడ్ చేయించుకున్నారు. ఒంటి చింత గూడెం ఇసుక ర్యాంప్లో వీరు ఇద్దరు టిఎస్ 08 యు. జి 2229 అనే నంబర్ గల లారీ కి టి ఎస్ 06యు సి 9189 అనే నంబర్ ప్లేట్ పెట్టు కొని డి. డి తీసి ర్యాంప్ లో ఇసుక



లోడ్ చేయించు కొని ఇసుక తరలించికు పోతున్నట్లు టిఎస్ ఎం డిసి అధికారులనుండి పోలీస్ వారికిసమాచారం ఇచ్చారు. ర్యాంప్ నుండి లారీ తో వెంకటాపురం మీదిగా హైదరాబాద్ వెళుతున్న లారిని వెంకటాపురం వద్ద వాహనాలు తనిఖీ లో టిఎస్ ఎం డి సి అధికారుల సమాచారం మేరకు పోలీస్ లు స్వాదినం చేసుకున్నారు . వెంటనే లారిని పోలీస్ స్టేషన్ కి తరలించి వారి ఇరువురి పై చీటింగ్ కేసు నమోదు చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక సి ఐ బండారి కుమార్, ఎస్సై కె తిరుపతి రావు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ వారికి మట్టేవాడ పోలీసుల సూచనలు



**వరంగల్ ఈస్ట్, ఆగస్టు 25 (జనం సాక్షి) :** గణేష్ మండపాల ఏర్పాటుకు స్థానిక పోలీస్ స్టేషన్ లో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని మట్టేవాడ పోలీసులు సూచనలు చేస్తున్నారు. రోడ్ మీద లేదా ప్రజలు నడిచే దారిలో ఇరుకైన వీధుల్లో విగ్రహాలు ఏర్పాటు చేయరాదని ఇన్స్పెక్టర్ గోపి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఈ క్రింది విధంగా పలు సూచనలు చేశారు.మండపం వద్ద కనీసం ముగ్గురు వలంటీర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలి.గణేష్ మండపం వద్ద నిర్వహించే వాలంటీర్ల పేర్లను మండపం వద్ద ఒక పుస్తకంలో నమోదు చేయాలి.మండపాలను గాలి, వానకు కూలిపోకుండా పకడ్బందీగా నిర్మించాలి. మండలంలో ఎలాంటి మండే పదార్థాలు టపాకులు ఉంచరాదు.మండపం పక్కన ఒక డ్రమ్ము లో నీటిని అందుబాటులో వుంచాలి.మండపం వద్ద కేవలం చిన్నపాటి ఒకటి లేదా రెండు బాక్సులను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. డీజేలకు అనుమతి లేదు. చిన్న బాక్సులు/ మైకు కొరకు స్థానిక ఏ సి పి అనుమతి తప్పకుండా తీసుకోవాలి.మండపం ఏర్పాటు చేసిన స్థలం యొక్క యజమాని అనుమతి మరియు విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పకుండా తీసుకోవాలి.అధిక శబ్దం వచ్చేలా పాటలు పెట్టరాదు. అలాగే, భక్తి పాటలను మాత్రమే ప్లే చేయాలి.రాజకీయ ప్రసంగాలు/స్లోగన్స్ లేదా ఏ వ్యక్తిని/వ్యక్తుల సమూహాన్ని రెచ్చగొట్టేలా లౌడ్ స్పీకర్లను ఉపయోగించకూడదు.మండపం వద్ద మద్యపానీయాలు, జూదం లేదా ఏదైనా ఇతర చట్టవిరుద్ధమైన మరియు సంఘ వ్యతిరేక పనులకు అడ్డగా ఉపయోగించరాదుమండపం పైకప్పును టార్పాలిన్లతో కప్పాలని సూచించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**స్టేషన్ ఘన్పూర్ , ఆగస్టు 25 (జనం సాక్షి) :** చిలుపూర్ మండలంలోని చిన్న పెండ్యాల గ్రామంలో జడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో 1993- 94 బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం పాఠశాల ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనంలో భాగంగా 30 వసంతాల క్రితం విద్యాబు ద్ధులునేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించా రు. అనంతరం జరిగిన వేడుకల్లో పూర్వ విద్యార్థులు గత స్మృతులను నెమరు వేసుకొని మురిసిపోయారు. కొందరు వివిధ ప్రాంతాల్లో ఉండగా వీడియో కాల్ ద్వారా పూర్వ విద్యార్థులతో వారి అనుభూతులను పంచుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణు ఆనంద్, వెంగల్ రెడ్డి,రాధిక,సంపత్,పూర్వ విద్యార్థుల కమిటీ బాధ్యులు తాళ్లపల్లి శివకుమార్ , తాళ్లపల్లి బాబు, భూక్య సుధాకర్ నాయక్, తిమ్మాపురం రవి, తాళ్లపల్లి కృష్ణ, పేరాల రమేష్ ,పూజారి రాజమోహన్, గంటే ఉపేందర్, గద్దె మధుకర్, పేరాల రాజన్ బాబు, ఇల్లెందుల యాదగిరి, పుల్యాల రాజు, చుక్క అనిల్, మాచర్ల యాదగిరి,నంగు నూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి మొక్కులు చెల్లించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 25 (జనం సాక్షి ) :** చిల్పూరు మండలంలోని శ్రీపతి పల్లి గ్రామంలో శ్రీ విష్ణు దుర్గామాత దేవాలయంలో విష్ణు దుర్గమాత అమ్మవారి కి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు బంగారు ఆభరణాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించా రు.ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడు తూ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో సకలసంపదలతో సుభిక్షంగావర్ధిల్లాలని అమ్మ వారిని ప్రార్థించారు. రాష్ట్ర ప్రజలు ఆకాంక్షించిన తెలం గాణ సహకారం దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగేలా శక్తి యుక్తులు ప్రసాదించాలని ప్రార్థించినట్టు తెలిపారు.ఈ సందర్భం గా పోతురాజుల విన్యాసాలను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆసక్తిగా తిలకించారు. కొండ మురళీ ధర్ రావుకి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు

## దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

**స్టేషన్ ఘన్పూర్ , ఆగస్టు 25 (జనం సాక్షి) :** చిల్పూర్ మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలోని దుర్గా మాతను తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి , స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.అనంతరం శ్రీపతిపల్లి తాజా మాజీ సర్పంచ్ కేశిరెడ్డీ ప్రత్యూష-మనోజ్ రెడ్డి కి ఇటీవల జన్మించిన కవల పిల్లలను చూసి,వారికి శుభాకాంక్షలు తెలిపి,చిన్నారులను దీవించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ ప్రతి నిధులు,పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.



# యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

## స్టేషన్ ఘన్పూర్ ఏసిపి భీమ్ శర్మ




**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 25 (జనంసాక్షి) :** యువత మత్తు పదార్థాలకు బానిసై తామా విలువైన జీవితాలను ఆగం చేసుకోవద్దని స్టేషన్ ఘన్పూర్ ఏసిపి భీమ్ శర్మ అన్నారు. డివిజన్ కేంద్రంలో స్టేషన్ ఘనపూర్ సబ్ డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఘన్పూర్ డీసీసీబీ బ్యాంక్ ఏరియా, బస్ స్టాండ్ వెనుక సైడ్ కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలో సరైన పత్రాలు లేనటువంటి 30 వాహనాలను గుర్తించి చెక్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఏసిపి భీంశర్మ మాట్లాడుతూ యువత ఎక్కువగా మత్తు పదార్థాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని, ఎవరుకూడా గంజాయిని సేవిం చమని ప్రతిజ్ఞ చేస్తూ ఎవరైనా గంజాయి తాగుతున్న అమ్ముతున్నారని తెలిసిన సమాచారం ఇవ్వాలని సూచించడం జరిగింది. అదేవిధంగా మీకు ఏ ఒక్క బ్యాంకు వారు మీ మొబైల్ కు లింకులు పంపి ఓటిపి చెప్పమని అడగరని, మీ యొక్క మొబైల్ కు వచ్చే లింకులు ఓపెన్ చేయరాదని అన్నారు. అలా ఓటిపి చెప్పడం వలన మీ ఖాతాలోని డబ్బులు సైబర్ నేరగాళ్లకు వెళ్లడం జరుగుతుందని, ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు.మైనర్ పిల్లలు ఎవరైనా డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే దానికి తల్లిదండ్రులు లేదా బైక్ ఓనర్ బాధ్యులు అవడం జరుగుతుందని అన్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని అన్నారు.మీయొక్క ఏరియాలో స్వచ్ఛందం గా నేను సైతం లో భాగంగా ప్రతి కాలనీలో సీసీ కెమెరా లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనబడిన స్థానిక పోలీస్ వారికి తెలియజేయాలని లేదాడయల్ 100 కు చేయా లని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ జి వేణు, జనగామ రూరల్ సీఐ ఏ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సైలు శ్రవణ్ కుమార్, నరేష్ , ఏఎస్ఐ రాజమౌళి, పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేత



**నేరేడిగొండ, ఆగస్టు25 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రజల సంక్షేమం కోసం కృషి చేసి ప్రభుత్వమని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు.ఆదివారం రోజున మండలంలోని క్యాంప్ కార్యాలయంలో మండల కేంద్రానికి చెందిన పెంట జానకిని రూ.28వేల రూపాయల చేక్కుని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ నిధులు పేద ప్రజలకు ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం అయే ఆరోగ్య ఖర్చులకుఉపయోగపడుతుందని,మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం,ఇది ప్రజల సంక్షేమాల ప్రభుత్వమని,అన్ని సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ శాఖ ఉపాధ్యక్షుడు ఆడే వసంతరావు బ్లాక్ అధ్యక్షులు అల్లూరి ప్రఫుల్ చందర్ రెడ్డి సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి పోతరెడ్డి మౌలానా తదితరులు ఉన్నారు.

# నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**కడెం: ఆగస్టు 25 (జనంసాక్షి)** నిర్మల్ జిల్లా కడెం మండలంలోని సారంగాపూర్ గ్రామంలో గ్రామస్తులు నూతనంగా గ్రామ వీడిసి పెద్దమనుషులను ఎన్నుకున్నారు. సందు శ్రీనివాస్, ఆర్మూర్ గంగాధర్, అందే సత్తన్న, పాదం రాజేశ్వర్ లను గ్రామస్తులు విడిసి పెద్దమనుషులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు మాట్లాడుతూ... గ్రామంలోని ప్రతి ఒక్కరం గ్రామ పెద్ద మనుషుల తీర్మానం ప్రకారం కట్టుబడి ఉండాలని, గ్రామా అభివృద్ధికి ప్రతి ఒక్కరం సహకరించి గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోల శ్రీనివాస్ తో పాటు పలువురు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ఘన స్వాగతం




**రాయపర్తి,ఆగస్టు 25 (జనంసాక్షి) :** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విదేశీ పర్యటన ముగించుకొని ఆదివారం స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి,పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు హమ్య నాయక్,మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ముద్రబోయిన వెంకన్న, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఈరెడ్డి నరసింహారెడ్డి, ఉల్లెంగల నర్సయ్య, యాకుబ్ రెడ్డి, మహిళా నాయకురాలు వనజరాణి, కృష్ణ, రాజు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుమన్ యాదవ్



**రాయపర్తి,ఆగస్టు 25 (జనంసాక్షి):** రాయపర్తి మండల కేంద్రానికి చెందిన మంచాల సుమన్ యాదవ్ ను యాదవ యూత్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ నియమించారు.ఈ సందర్భంగా మంచాల సుమన్ యాదవ్ మాట్లాడుతూ యాదవ యూత్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు మేకల రాములు యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు.యాదవ కులస్తుల సమస్యలపై పోరాటం చేస్తూ యాదవ సంఘం అభివృద్ధికి పాటుపడతానని యాదవ యూత్ లో చైతన్యం కలగ చేస్తానని యాదవ కులస్తుల పతి సమస్యపై పోరాటం చేస్తానని అన్నారు.

# చిత్రకళలో అద్భుత ప్రతిభతో రాణిస్తున్న చిన్నారి కౌటం ఆద్య



**భూపాలపల్లి, ఆగస్టు 25 (జనంసాక్షి) :** చిన్నారి కౌటం ఆద్య చిత్రకళలో అద్భుత ప్రతిభ కనబరుస్తోంది ఎ. ల్కే .జీ నుంచే చిత్రలేఖనం పై ఆసక్తి పెంచుకుంటూ ఆలోచనలకు సృజనాత్మకత జోడించి చక్కటి చిత్రాలు గీస్తోంది. భూపాలపల్లి పట్టణంలోని ఎల్బీనగర్ కు చెందిన కౌటం సుమాంజలి కృష్ణ దంపతుల పెద్ద కూతురు ఆద్య చిత్రకళలో అద్భుతంగా రాణిస్తుంది. జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న ఆద్య చిత్రలేఖనం పై అమితమైన ఆసక్తి కనబరుస్తోంది. ఓనమాలు నేర్వకముందు నుంచే కాగితాలపై గీతలు బొమ్మలు గీయడం అలవర్చుకుంది.తల్లిదండ్రులు అందిస్తున్న ప్రోత్సాహంతో తన మదిలో కలిగే ఆలోచనలకు మరింత పదును పెడుతూ చక్కటి సృజన ఆత్మకథను వెలికితీస్తూ చక్కటి బొమ్మలతో చిత్రాలు గీస్తుంది. సోమవారం శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం సెలవు దినంతో ఇంట్లో ఉన్న ఆ చిన్నారి..ఉదయం 11 గంటలకు రాధాకృష్ణుల చిత్రాలను వేసి రంగులు దిద్ది.. అందర్నీ అబ్బుర పరుస్తూ ఔరా..! అనేలా రాధా కృష్ణుల చిత్రపటం వేసింది.

# అపూర్వం అద్భుతం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ఆనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్న వైనం**

**చదువు చెప్పిన ఉపాధ్యాయులకు సన్మానం**

**ఒకే వేదికపై కలుసుకున్న శ్రీ వేంకటేశ్వర పాఠశాల 2000 -2001 ఎస్ఎస్సి బ్యాచ్**



**వరంగల్ ఈస్ట్, ఆగస్టు 25 (జనంసాక్షి) :** ఒకే పాఠశాలలో ఒకే తరగతి గదిలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకున్న అద్భుత సన్నివేశం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఉరుసు శ్రీ వెంకటేశ్వర పాఠశాలలో నెలకొంది. 2000-2001 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. ఆనాడు పాఠశాలలో చదువుకున్న సమయం లో తమకున్న తీపి జ్ఞాపకాలను పూర్వ విద్యార్థులు నెమరు వేసుకున్నారు. ఎవరెవరు ఏం చేస్తున్నారు తెలుసుకున్నారు. ఒక్కొక్కరుగా తమ అనుభవాలను సాటి పూర్వ విద్యార్థుల సమక్షంలో పంచుకున్నారు.ఇన్నాళ్ల తర్వాత ఇంత గొప్పగా ఇక్కడ కలవడం మరిచిపోలేని జ్ఞాపకం అని అనుకున్నారు. తాము ఎక్కడ ఉన్నా ఎలా ఉన్నా ప్రతి ఏటా ఇలాగే కలుసుకోవాలని అనుకున్నారు.ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.వారికి పాదాభివందనం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన ఈ సందర్భంగా అభినందించు కున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, దావూద్, ప్రభాకర్ రెడ్డి, విద్యాసాగర్, సదానందం, శ్రీనివాస్, భిక్షపతి, విద్యార్థులు వనం అనిల్, దుగ్గి శెట్టి సంతోష్, చీర భరత్ కుమార్, వెల్దండి శ్రీధర్, కుండే మురళి, కమటం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పశుగణన



**భూపాలపల్లి, ఆగస్టు 25 (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 21వ జాతీయ పశు గణన, సెప్టెంబర్ 1వ తారీకు నుండి డిసెంబర్ 31 వరకు అన్ని గ్రామాలు, మండలాల్లో పశు గణన పశు సంవర్ధక శాఖ వారు చేపట్టడం జరుగుతుందని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గోపాలకృష్ణ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్యూమ రేటర్లు ఇంటింటికి వెళ్లి పశువులు, గొర్రెలు, మేకలు, పెంపుడు కుక్కలు, ఇతర పశువుల వివరాలు సేకరిస్తారని తెలియజేశారు, జిల్లా కలెక్టర్ ఆదేశాను అనుసారం ప్రకారం తేది 27-8-24 అనగా మంగళవారం ఉదయం 10.00లకు కలెక్టరేట్ లోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో సూపర్ వైజర్లకు, అన్ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి సకాలంలో హాజరు కావాలని ఆయన సూచించారు.

## కేజీబీవీ వసతి గృహాన్ని పరిశీలించిన కలెక్టర్



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 25 (జనంసాక్షి)** : వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను, ఎస్సీ బాలికల వసతి గృహాన్ని, వర్ధన్నపేట మండలం ఇల్లంద కేజీబీవీను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. ఆదివారం ఇల్లందులోని ఆశ్రమ పాఠశాలల విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలల్లోని పిల్లలకు మౌలిక వసతులు, బోజన సౌకర్యాలు ఎలా ఉన్నాయి అనే విషయాన్ని పిల్లలతో స్వయంగా మాట్లాడి తెలుసుకున్నారు. కలెక్టర్ విద్యార్థులకు పలు సబ్జెక్టులకు సంబంధించి ప్రశ్నలను అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు భోజనం మెనూప్రకారంగా పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు. ఇల్లంద కెజిబివి లో ఏర్పాటుచేసిన ఫిర్యాదుల పెట్టెను తెరచి ఫిర్యాదులను పరిశీలించారు. బోజన తయారు గది, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్ ,మరుగుదొడ్లు మరియు పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని, పరిసరాల్లో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించాలని నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో నిర్వహాకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డిఎఫ్ వనిత అచ్యుత పాయి కళాశాలలో స్వాగతం పార్టీ వేడుకలు



**పర్వతగిరి (జనంసాక్షి)** : పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో ఆర్ డి ఎఫ్ వనిత అచ్యుత పాయి జూనియర్ కళాశాలలో ఆదివారం రోజు అంగరంగ వైభవంగా వెల్కమ్ పార్టీ వేడుకలు నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ జనార్ధన్ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో పోటీపడి చదవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. అధ్యాపకులు విద్యార్థులను ఉద్దేశించి పలు సూచనలు చేయడం జరిగింది.సమావేశం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజు, ఏఓ సత్యనారాయణ, రాంబాబు, మహేశ్వర్, జయశంకర్, సైదులు, గుంశావళి, శ్రీనివాస్, హైమావతి, ప్రశాంత్, మహేష్ పాల్గొనడం జరిగింది.

## రుణమాఫీ కోసం ఫ్యామిలీ వెరిఫికేషన్ చేస్తున్న ఏఈఓ



**గంగారం, ఆగస్టు 25 (జనంసాక్షి)** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీ పథకాన్ని 2 లక్షల వరకు మాఫీ చేయడం జరిగింది ఇందులో భాగంగా కొంతమంది రైతులకు రేషన్ కార్డ్ లేని కారణంగా మాపి కాకపోవడంతో ఆందోళన చెందిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రుణమాపి కానీ లబ్ధిదారుల ఇంటి కెళ్ళి ఫ్యామిలీ వెరిఫికేషన్ చేసిన అనంతరం వారికి రుణమాఫీ వర్తిస్తుందని చెప్పడం జరిగింది ఇందులో భాగంగా గంగారం మండలం పెద్దఎల్లపురం గ్రామానికి చెందిన గుండగాని రాజు తనకు లక్ష 17వేల రూపాయలు గాను రేషన్ కార్డు లేక రుణమాఫీ కాకపోవడంతో ఆ రైతు ఇంటి దగ్గరికి వచ్చిన ఏఈఓ కిషోర్ ఫ్యామిలీ వెరిఫికేషన్ చేసుకొని తమకు సంబంధించిన వెబ్సైట్లో అప్లోడ్ చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ కిషోర్ మాట్లాడుతూ గంగారం మండలంలో రేషన్ కార్డు లేకుండా రుణమాఫీ కానీ రైతులు మొత్తం 7గురు ఉన్నట్లు వారి యొక్క ఇంటి దగ్గరికి వెళ్లి ఫ్యామిలీ వెరిఫికేషన్ చేసి వెబ్ సైట్ లో ఫోటో తీసుకోవడం జరుగుతుందని అనంతరం వారికి రుణమాఫీ జరుగుతుందని తెలిపారు.

## బీసీల ఆశాజ్యోతి బిందెశ్వరి ప్రసాద్ మండల్



**భీమదేవరపల్లి, ఆగస్టు 25 (జనంసాక్షి)** : భారతదేశంలోని వెనుకబడిన తరగతుల ఆశాజ్యోతి బీసీ రిజర్వేషన్ల పితామహులు, సంఘసంస్కర్త, బిందేశ్వరి ప్రసాద్ మండల్ 106 వ, జయంతి వేడుకలు భీమదేవరపల్లి మండలంలోని ఆదివారం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్, దేగల సారయ్య ,కొలుగూరి రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిదురాల సరూప, ఆదరి రవీందర్, ఉసకోయిల ప్రకాష్, శనిగరపు సదానందం, మాట్ల వెంకటస్వామి, రేణికుంట్ల బిక్షపతి, కండె సుధాకర్, గజ్జల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంఘం సభ్యులు పిల్లలకు ప్రోత్సాహకాలు



**భీమదేవరపల్లి ఆగస్టు 25 (జనంసాక్షి)** : మండలంలోని ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం సంఘ సభ్యుల పిల్లలకుప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఇందులో భాగంగా ఎంసెట్ - 2023 మొదటి సంవత్సరము విద్యార్థిని, విద్యార్థులకు (మెడిసిన్, డెంటల్, ఫార్మా-డి %-% రూ. 20,000/- ఇంజనీరింగ్, బీఫార్మసీ, బి.ఎస్.సి అగ్రికల్చర్/హార్టికల్చర్/నర్సింగ్ రూ. 15,000/-), 82మందికి రూ. 12,50,000/-ల ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. ఈ ప్రోత్సాహక బహుమతుల పంపిణీ కార్యక్రమాన్ని 2008 లో ప్రారంభించి, 2023 వరకు - 1218 విద్యార్థిని, విద్యార్థులకు ఇప్పటి వరకు రూ. 1,01, 43,500లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జనరల్ మేనేజర్ రాంరెడ్డి, సంఘ ఉపాధ్యక్షులు కడారి ఆదాం, సంఘ కార్యవర్గ సభ్యులు కంకల భాగ్య, కూన కనుకయ్య, మారుపాటి జయపాల్ రెడ్డి, అంబాల రాములు, గజ్జి వీరయ్య,బేల కనుకమ్మ, కంది రవిందర్ రెడ్డి,ఈర్ల మూగయ్య,కర్రె మహేందర్,మంద శ్రీనివాస్,చెవ్వల్ల బుచ్చయ్య,గుగ్లోతు బాషు, బొల్లపెల్లి వీరన్న మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు




**నిర్మల్ బ్యూరో, ఆగస్టు25 (జనంసాక్షి)** : మున్నూరుకాపు ట్రస్ట్ బోర్డ్ ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. ఆదివారం హైదరాబాద్ కాచిగూడ మున్నూరుకాపు వసతిగృహ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో అత్యుత్తమ మార్కులు పొందిన విద్యార్థులకు ట్రస్ట్ బోర్డు చైర్మన్ ప్రొఫెసర్ ఎం ఆర్ వెంకట్ రావు ఉత్తమ పురస్కారాలతో పాటు నగదు పారితోషకం అందజేశారు. నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన గుమ్ముల అశోక్ కూతురు హను ఇంటర్మీడియెట్లో 96% ఉత్తీర్ణత సాదించినందుకుగాను ఉత్తమ ప్రతిభ పురస్కారం అందుకున్నారు. ట్రస్టు చైర్మన్ మాట్లాడుతూ మున్నూరుకాపు ట్రస్టు బోర్డు ఏర్పాటై 60సం,, పూర్తయిన సందర్భంగా వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నామని,అందులో భాగంగానే 2023,2024 సం,, లో ప్రతిభ కనబరిచిన రాష్ట్రంలోని మున్నూరుకాపు విద్యార్థులకు 11లక్షల,60వేల రూ,, నగదుతో పాటు ప్రతిభ పురస్కారాలు అందజేస్తున్నామన్నారు. ఎందరో మంది విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పస్తున్నామని అన్నారు, విద్యార్థులు విద్యతో పాటు ఉద్యోగ,రాజకీయ రంగంలో రాణించాలని,రాష్ట్రంలో అత్యధిక శాతం మున్నూరుకాపులు ఉన్నప్పటికీ ఆర్థికంగా వెనుకబడిఉన్నామని అన్నారు. ఈకార్యక్రమంలో మున్నూరుకాపు ట్రస్ట్ బోర్డు సభ్యులు దేవేందర్, పిల్లి శ్రీనివాస్, యోగేందర్,అన్నపూర్ణ,, ఆయా జిల్లాల మున్నూరుకాపు సంఘ ప్రతినిధులు, కుల సోదరులు పాల్గొన్నారు.

## "ప్రెస్ క్లబ్ పాలకుర్తి" అధ్యక్షునిగా 'గుగులోతు దేవోజి'







**పాలకుర్తి, ఆగస్టు 25 (జనంసాక్షి)** జనగామ జిల్లా, పాలకుర్తి మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన సమావేశంలో "ప్రెస్ క్లబ్ పాలకుర్తి" నూతన అధ్యక్షునిగా గుగులోతు దేవోజి (నవతెలంగాణ), ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పాలకుర్తిలో జరిగిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ప్రెస్‌క్లబ్ పాలకుర్తి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ పాలకుర్తి గౌరవ అధ్యక్షులుగా చిట్యాల యాకయ్య (ఆంధ్రజ్యోతి), ఉపాధ్యక్షులుగా చిదురాల ఎల్లయ్య (మన ప్రగతి), కొండపర్తి విష్ణుమూర్తి (సాక్షి టీవీ), వర్ధమాన శ్రీనివాస్ (టీవీ 5), ప్రధాన కార్యదర్శిగా ఎండి యాకూబ్ పాషా (ఏబీఎన్ ఆంధ్రజ్యోతి), సహాయ కార్యదర్శులుగా సలేంద్ర సోమన్న (జనంసాక్షి), బొమ్మగాని ప్రదీప్ గౌడ్ (టీ న్యూస్), కత్తుల యాకయ్య (ప్రజాపక్షం), కోశాధికారిగా జిలకర తిరుమల్ (వెలుగు), గౌరవ సలహాదారులుగా బాలగాని రమేష్ గౌడ్ (ప్రజాతంత్ర), రాపోలు రాంబాబు (హెచ్ఎంటీవీ), గుడికందుల నరేష్ (బి ఆర్ కె న్యూస్), గజ్జి రాజు (మహా న్యూస్), మామిండ్ల సోమయ్య (ప్రజా జ్యోతి), దాసరి యాకయ్య (సాక్షి), ఎడవెల్లి సోము (వుదయం) లతోపాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని ప్రెస్ క్లబ్ పాలకుర్తి అధ్యక్షుడు గుగులోతు దేవోజి తెలిపారు.

## స్వర్ణ కంకణముతో అర్చకులు మొగిలిపాలెం రాంబాబుకు ఉత్తమ పురస్కారం

### అభినందించిన ఈవో కిషన్ రావు

### అభినందనలు తెలియజేసిన ఆలయ అర్చకులు, సిబ్బంది



**భీమదేవరపల్లి, ఆగస్టు 25 (జనంసాక్షి)** : తెలుగు సాహితి అకాడమీ ట్రస్టు హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు ధర్మపత్ని లలితాదేవి లను స్వర్ణ కంకణంతో ఘనంగా సన్మానించి, నగదుతో పాటు, మెడల్ ఇచ్చి ఘనంగా సన్మానించారు. భీమదేవరపల్లి మండలంలోని కొత్త కొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో ఆధ్యాత్మిక భావన,దీక్ష కార్యక్రమాలు, ఆలయ అభివృద్ధికి చేసిన కృషికి చేసిన సేవలను గుర్తించి, తెలంగాణ రాష్ట్రంలో అందజేస్తున్న అవార్డులో భాగంగా కొత్తకొండ దేవాలయంలో ముఖ్య అర్చకునికి స్వర్ణ కంకణ అవార్డు రావడం సంతోషకరం అని పలువురు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈవో కిషన్ రావు మాట్లాడుతూ, ఆలయంలో పనిచేస్తున్న అర్చకులు మొగిలిపాలెం రాంబాబు సేవలను గుర్తించి ఇంత పెద్ద అవార్డు రావడం చాలా గర్వించదగ్గ విషయమని అన్నారు.రాంబాబు కోఆర్డి పట్ల ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.